www.prajasakti.com

# ప్రజాశక్తి

గురువారం 18 జనవరి 2024 5 పశ్చిమ గోదావరి

## సిఎం సహాయ నిధి పేదలకు వరం : ముదునూరి

ప్రజాశక్తి - నరసాపురం

సిఎం సహాయనిధి పేద కుటుంబాలకు ఒక వరం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం నరసాపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన 5 లక్షల 50 వేల రూపాయల విలువైన చెక్కును మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు రమేష్ కుమార్‌కు అందజేశారు. వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పెట్టి పేదలకు ఉచిత వైద్యాన్ని అందజేశారన్నారు. ఈనాడు సిఎం జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీని మరింత అభివృద్ధి చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. రూ.ఐదు లక్షల వరకూ ఉన్న ఆరోగ్యశ్రీ లిమిట్‌ను రూ.25 లక్షలకు పెంచారన్నారు. కుల, మత ప్రాంత వర్గ పార్టీ అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికీ అర్హతే కొలమానంగా సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన చికిత్సలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు.

# రబీ బెంగ..!

**రబీ సాగుపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. నాట్లు పూర్తయ్యేసరికి మరో మూడు వారాలు పట్టే అవకాశం కనిపిస్తోంది. సాగుకు అదును తప్పే పరిస్థితి ఏర్పడింది. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండడంతో రైతులకు ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.**

- రెండు జిల్లాల్లోనూ పూర్తికాని నాట్లు
- ఇప్పటివరకూ 40 శాతం నాట్లు మాత్రమే పూర్తి
- మరో రెండు వారాలకుపైగా పట్టే పరిస్థితి
- అదునుదాటడంతో వెదజల్లాలంటున్న అధికారులు
- దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం
- ఆందోళనలో రెండు జిల్లాల్లోని రైతాంగం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రస్తుత రబీలో పశ్చిమగోదావరి జిల్లాలో 2.25 లక్షల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 98,726 ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. గడిచిన డిసెంబర్ నెలాఖరుకు రబీనాట్లు పూర్తికావాలని అధికారులు ప్రకటించారు. డిసెంబర్ మొదటివారంలో మిచౌంగ్ తుపాను విరుచుకుపడడంతో రబీ పరిస్థితి మొత్తం తారుమారైంది. ఖరీఫ్ మాసూలు పూర్తయ్యేందుకే సమయమంతా గడిచిపోయింది. దీంతో నారుమడులు వేయడంలో తీవ్ర ఆలస్యం నెలకొంది. జనవరి 20వ తేదీ వచ్చినా ఇప్పటి వరకూ పశ్చిమ, ఏలూరు జిల్లాల్లో 40 శాతం మాత్రమే నాట్లు పూర్తయ్యాయి. ఇంకా 60 శాతం నాట్లు పూర్తికావాల్సి ఉంది. ఏలూరు జిల్లాలో 98.726 ఎకరాలకు గాను, 40 వేల ఎకరాల్లో మాత్రమే నాట్లు నాటిన పరిస్థితి నెలకొంది. నిడమర్రు, భీమడోలు వంటి పలు మండలాల్లో కొల్లేరుకు ఆనుకుని ఉన్న సాగుకు సంబంధించి నారుమడులు వేసి రెండు, మూడురోజులు మాత్రమే అవుతోంది. దీంతో ఫిబ్రవరి రెండోవారం వరకూ నాట్లు పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గడిచిన ఖరీఫ్‌లో తుపాను ప్రభావంతో రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారు. ధాన్యం తడిసిపోయి, రంగుమారడంతో అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి కొనసాగింది. వర్షాలకు తడిసిపోవడంతో రెట్టింపు ఖర్చులయ్యాయి. దీంతో ఖరీఫ్‌లో దిగుబడులు కొంతమేరగా వచ్చినప్పటికీ రైతులకు నష్టాలే మిగిలాయి.

**ఆశలన్నీ రబీపైనే..**

ఖరీఫ్‌లో తీవ్ర నష్టాలు మూటగట్టుకున్న రైతులు రబీసాగుపై ఆశలన్నీ పెట్టుకున్నారు. అయితే క్షేత్రస్థాయి పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. సంక్రాంతి తర్వాత నాట్లు నాటితే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడనుందని రైతులు గత అనుభవాలను గుర్తుచేసుకుంటున్నారు. ఈ ఏడాది మరింత దారుణంగా రబీ పరిస్థితి ఉంది. పెట్టుబడులు పెట్టి సాగుచేసిన తర్వాత దిగుబడి రాకపోతే పరిస్థితి ఏంటన్న భయం రైతులకు నిద్రలేకుండా చేస్తోంది. రెండు జిల్లాల రైతుల్లోనూ రబీసాగుపై తీవ్ర ఆందోళన నెలకొంది. రెండు జిల్లాల్లో సాగుతున్న సాగులో 70 శాతంపైగా కౌలురైతులే చేస్తున్నారు. ఖరీఫ్‌లో కౌలురైతులు తీవ్రంగా నష్టపోయినా నష్టపరిహారం జాబితాలో మాత్రం భూయజమానులు పేర్లే నమోదయ్యాయి. బ్యాంకుల్లో పంటరుణం తీసుకున్న రైతులకే బీమా వర్తిస్తోంది. దీంతో పంటనష్టం గానీ, బీమా గానీ కౌలురైతులకు అందే పరిస్థితి లేకుండా పోయింది. రబీలోనూ నష్టాలు చవిచూస్తే కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. మరోపక్క సాగునీటి సమస్యపైనా రైతుల్లో తీవ్ర గుబులు నెలకొంది. ఈ ఏడాది సాగునీరు తక్కువగా ఉండడంతో వంతులవారీ విధానంలో రబీకి సాగునీరు అందించేందుకు నిర్ణయించారు. ఫిబ్రవరి రెండోవారం వరకూ నాట్లు సాగితే ఏప్రిల్ నెలాఖరు వరకూ సాగునీరు సరఫరా చేయాల్సి ఉంటుంది. సాగునీటి సమస్య ఏర్పడితే పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉంది. రబీసాగు అదును తప్పడంతో ముందుముందు పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అన్న భయం అన్నదాతను వెంటాడుతోంది. రబీసాగు అదునుతప్పడంతో వెదజల్లే పద్ధతి అవలంబించాలని అధికారులు రైతులను కోరుతున్నారు. దీంతో ఏలూరు జిల్లాలో వెదజల్లే ప్రక్రియ పలుచోట్ల కొనసాగుతోంది. సాగునీటి సరఫరాపై అధికారులు ఇప్పటినుంచే సరైన ప్రణాళికలు రూపొందించకపోతే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

మాట్లాడుతున్న రెవెన్యూ అధికారి శివన్నారాయణ రెడ్డి

## గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి శివన్నారాయణ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 26న నిర్వహించబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, గతంలో చిన్నచిన్న లోటుపాట్లు ఉంటే అవి సరి చేసుకుని వేడుకలు విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు మొదలు పెట్టాలన్నారు. గతేడాది మాదిరిగా జిల్లా కలెక్టరేట్‌ను ఆనుకుని ఉన్న పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భీమవరం ఆర్‌డిఒ గణతంత్ర వేడుకలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాల సమాచారాన్ని క్రోడీకరిస్తూ సందేశాత్మకంగా, వినూత్నంగా 10 శకటాలను రూపొందించాలన్నారు. జిల్లా అధికారులు సమిష్టిగా పనిచేసి వేడుకల విజయవంతానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భీమవరం ఆర్‌డిఒ కె.శ్రీనివాసులు రాజు, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి వైకెవి అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో జ్యోతిబసుది ప్రధాన పాత్ర

### సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

జ్యోతిబసు చిత్రపటానికి జోహార్లు అర్పిస్తున్న సిపిఎం నేతలు

దేశ రాజకీయాల్లో పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు ప్రధాన పాత్ర పోషించారని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. స్థానిక వెంటేవారితోటలోని సుందరయ్య భవనం వద్ద సిపిఎం నేత, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు 13వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం జ్యోతిబసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ జ్యోతిబసు విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. జైలుకు కూడా వెళ్లారన్నారు. పశ్చిమబెంగాల్‌లోని రైల్వే కార్మికులను, జ్యూట్ కార్మికులను సమీకరించి సంఘాలను ఏర్పాటు చేసి రైల్వే, జ్యూట్ కార్మిక ఉద్యమంలో ప్రధాన పాత్రపోషించారన్నారు. ఎనిమిది సార్లు ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారని, 25 ఏళ్ల పాటు బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి సిపిఎం వామపక్ష సంఘటన ఆధ్వర్యంలో ఆదర్శవంతమైన పాలన అందిచారన్నారు. ప్రస్తుత పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గత ప్రభుత్వ విజయాలను కాలరాసే ప్రయత్నం చేస్తోందన్నారు. పేదలు భూ సంస్కరణల ద్వారా భూమిని పొందితే తిరిగి ఆ భూములను పెత్తందార్లకు అప్పగించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రాల హక్కులను కాపాడడంలో జ్యోతిబసు ప్రధాన పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కుల్ని హరిస్తోందన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి, బిజెపి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అందరం నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి సత్యనారాయణ, త్రిమూర్తులు, కె.రత్నకుమారి పాల్గొన్నారు.

## యాక్టు 27 రద్దు చేసే వరకూ పోరాటం

### తణుకులో న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - తణుకు రూరల్

యాక్టు 27 రద్దు చేసే వరకూ న్యాయవాదులు పోరాటం చేస్తారని తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు తెలిపారు. భూయాజమాన్యం హక్కు చట్టం రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు బుధవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రమూ ఆమోదించలేని చీకటి చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం సరికాదన్నారు. ప్రజల హక్కులను హరించే విధంగా ఈ చట్టం ఉందన్నారు. ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి.కోటేశ్వరరావు, ఒఎస్.నాగేశ్వరరావు, బి.సీతారామరాజు, గాజుల వీర వెంకట అప్పాజీ, పి.విజయకుమార్, ఇ.రామకృష్ణ, డి.భాస్కర్ పాల్గొన్నారు. వీరికి కొండూరి వెంకటేశ్వర్లు, కామన మునిస్వామి, ఎం.సత్యనారాయణాచారి ప్రతాప్ సంఘీభావం తెలిపారు.

## ఆకివీడులో ముగిసిన వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - ఆకివీడు

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

వారం రోజులుగా సాగిన డివైఎఫ్ఐ సంక్రాంతి యోజన క్రీడల్లో భాగంగా మూడు నియోజకవర్గాల స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీలు బుధవారంతో ముగిశాయి. మొత్తం 28 టీములు పాల్గొన్న ఈ పోటీల్లో ఆరు టీమ్‌లు లీగ్‌కు చేరాయి. ఏలూరు జిల్లా దానిగూడెం, పెంచికలమర్రు, భుజలపట్నం, కొట్టాడ ఎ, ఆకివీడు ఏఎస్ఎన్ రాజు అకాడమీ, తాడినాడ ఎ టీములు లీగ్ లో పోటీపడ్డాయి. వీటిలో ఏలూరు జిల్లా తాడినాడ ఎ టీము ప్రథమ స్థానం సాధించగా, రెండో స్థానం దానిగూడెం టీం సాధించింది. మూడో బహుమతి పెంచికలమర్రు, నాలుగో బహుమతి భుజబలపట్నం టీములు సాధించాయి. న్యాయ నిర్ణయతలుగా ముంగర సుబ్బరాజు, సుర ఏడుకొండలు. సమన్వయకర్తగా గోపిశెట్టి రాంబాబు వ్యవహరించారు. అలాగే చెడుగుడు పోటీలకు మొత్తం 18 టీములు పోటీ పట్టాయి. వాటిలో ఏడు టీములు లీగ్‌కు చేరాయి. చీరాల టీమ్, ఏలూరు జిల్లా గోపవరం టీమ్, ఏలూరు జిల్లా కైకలూరు టీమ్, బాపట్ల జిల్లా పాత చీరాల, ఆకివీడు ఆరుగురు బుడ్డోల్లు టీమ్, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం గునుపూడి టీమ్, ఏలూరు జిల్లా వేమవరపాడు టీమ్‌లు లీగ్‌లో పోటీ పడ్డాయి. చెడుగుడు పోటీలు రాత్రి పొద్దుపోయే వరకు ఫ్లాట్ లైట్స్‌లో కొనసాగాయి.

# సమస్యలు పరిష్కరించేవరకూ వెనక్కి తగ్గం

**షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చిన అంగన్వాడీలు**

**37వ రోజు కొనసాగిన సమ్మె**

భీమవరంలో...

ప్రజాశక్తి - భీమవరం

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె రోజురోజుకు ఉధృతంగా సాగుతుంది. సమ్మె చేపట్టి 37 రోజులు కావస్తున్నా ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తీవ్ర నిర్బంధం, అక్రమ అరెస్టులు చేస్తున్నా వెనకడుగు వేయకుండా అంగన్వాడీలు ఐక్యతతో ముందడుగు వేస్తున్నారు. క్రిస్మస్ నుంచి సంక్రాంతి వరకు అన్ని పండుగలకు దూరంగా ఉండి పండుగల రోజును కూడా సమ్మె శిబిరంలోనే గడిపి న్యాయ పోరాటాన్ని కొనసాగించారు. అంగన్వాడీలు మూకుమ్మడిగా సమ్మె చేపట్టిన నేపథ్యంలో ప్రభుత్వం ఎస్మా ప్రయోగించి ఇటీవల షోకాజ్ నోటీసులను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షోకాజ్ నోటీసులకు సమాధానం చెప్పేందుకు బుధవారం అంగన్వాడీలు మరోసారి కదం తొక్కారు. భీమవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని భీమవరం, భీమవరం అర్బన్, వీరవాసరం సెక్టార్లకు చెందిన అంగన్వాడీలు అంత తరలివచ్చి విస్సాకోడేరు రావి చెట్టు నుంచి భీమవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అంగన్వాడీలు ప్లకార్డులు చేత పట్టుకుని అంగన్వాడీల

తాడేపల్లిగూడెంలో..

పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా చేసిన నినాదాలు హోరెత్తాయి. సుమారు కిలోమీటర్ మేర ర్యాలీ ప్రదర్శన చేసి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరమయ్యేవరకు సమ్మె విరమించబోమని 200 మంది అంగన్వాడీలు లిఖితపూర్వకంగా షోకాజ్ నోటీసులపై ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీకాంతంకు సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన సమాధానానికి ఎకనాలజిమెంట్ ఇచ్చేందుకు సిడిపిఒ లక్ష్మీకాంతం నిరాకరించింది. దీంతో అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఎక్నాలజిమెంట్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. షోకాజ్ నోటీసులకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినప్పుడు తమకు కూడా ఏక్నాలజిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఏక్నాలజిమెంట్ ఇచ్చేందుకు సిడిపిఒ లక్ష్మీకాంతం అంగీకరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్లే సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలన్నారు. లేకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన నిరసన సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది. నేషనల్ లీస్ట్ జనశక్తి పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్ కడియం సూరిబాబు అంగన్వాడీల సమ్మెకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆంజనేయులు, మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు జి.విజయలక్ష్మి, నాగరత్నం, దుర్గసావిత్రి, సీతారత్నం, ఎ.లక్ష్మి, ఐ.నిర్మల, అంగన్వాడీలు పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం** :తాడేపల్లిగూడెం, పెంటపాడు, గణపవరం ప్రాజెక్టులు ప్రత్తిపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడు ప్రాజెక్టుల అంగనవాడీలు తమకు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సంతకాలు చేసి ఐసిడిఎస్ కార్యాలయ అధికారికి అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ, కార్యదర్శి ఎం.హాషీనాబేగం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం పెంటపాడు మండల కన్వీనర్ చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, అధ్యక్షులు జవ్వాది శ్రీను హాజరై మాట్లాడారు. అంగనవాడీల సమస్యలు పరిష్కరిస్తేనే విధుల్లోకి చేరుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సభ్యులు దీన స్వరూపరాణి, ప్రభారాణి, కనకమహాలక్ష్మి, వరలక్ష్మి, ప్రసన్న, గాయత్రి, వీరమ్మ, యడవల్లి వెంకట దుర్గారావు పాల్గొన్నారు.

**తణుకు రూరల్** :స్థానిక కోర్టు సెంటర్ నుంచి నరేంద్ర, గవర్నమెంట్ హాస్పిటల్, వెంకటేశ్వరసెంటర్ మీదుగా తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల నుండి వచ్చిన వారు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా అదరం, బెదరమని, ఎస్మాను రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ఝాన్సీలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అడ్డగర్ల అజయకుమారి మాట్లాడుతూ అనంతరం సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడి చేశారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సమాధానం అందించారు.

ఆకివీడులో...

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కామన మునిస్వామి, పి.దక్షిణామూర్తి, వసంతకుమారి, ప్రమీల, ధనలక్ష్మి, రాజకుమారి, శ్యామల, నాగలక్ష్మి, పెద్దిలక్ష్మి, తులసి, నళినిరాణి, మణిమాలతి పాల్గొన్నారు.

**ఆచంట (పెనుమంట్ర)** :అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మాను రద్దు చేయకపోతే ప్రభుత్వాన్ని ప్రజలే ఇంటికి పంపిస్తారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ అన్నారు. తమ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఆచంట నియోజవర్గ స్థాయిలో పెనుమంట్ర ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు దీక్షలు చేపట్టారు. సిడిపిఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజారామ్మోహన్‌రాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోడె శ్రీనివాస ప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కోసంపూడి సుబ్బరాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్, నాయకురాలు కానూరి తులసి, వైట్ల ఉషారాణి, మైలే విజయలక్ష్మి, పుడక నాగలక్ష్మి, పద్మ, వి.సరస్వతి, మౌనిక, సాయి మహా లక్ష్మి, పీతల రాజమణి, జె.ఉమాదేవి, రాయుడుకుమారి పాల్గొన్నారు.

**పోడూరు** : పాలకొల్లు ప్రాజెక్ట్ పరిధిలోని సెక్టార్ల అంగన్వాడీలందరూ దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన షోకాజ్ నోటీసుల వివరణకు చివరి రోజు కావడంతో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్, జిల్లా నాయకురాలు వైట్ల రాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి, సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్, యలమంచిలి మండల లీడర్ రజని, పాలకొల్లు టౌన్ లీడర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

**ఆకివీడు** : స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని కాళ్ల, ఆకివీడు, ఉండి, పాలకోడేరు మండలాలకు చెందిన అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపాలన్ హాజరై మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సమైక్యంగా సమాధానాలు అధికారులకు అందించాలని ఆయన సూచించారు. ఆ మేరకు వారికి అవసరమైన సమాచారాన్ని ఆయన ప్రింటింగ్ పత్రాల ద్వారా అందించారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డి.కల్యాణి, సిఐటియు ఆకివీడు, కాళ్ల మండలాల కార్యదర్శులు కె.తవిటినాయుడు, గొర్ల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం నాలుగు మండలాల అంగన్వాడీలు నోటీసులకు సమాధానాలు అధికారులకు అందించారు.

**మొగల్తూరు** :అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించడం దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్మోహన్‌రాయ్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం అంగన్వాడీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చిన వాటికి బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో పలువురు సూపర్‌వైజర్లకు సమాధాన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రాయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ, నాయకులు యడ్ల చిట్టిబాబు, అంగన్వాడీలు పెద్దింట్లు, సారమ్మ, సీత, నాగలక్ష్మి, రేఖ శాంభవి పాల్గొన్నారు.

**యలమంచిలి** : యలమంచిలిలో అంగన్వాడీలు సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దేవసుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజిని, దేవి, శకుంతల, లక్ష్మి పాల్గొన్నారు.

## జిఒ 106/2చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

**లారీ డ్రైవర్ల ఆందోళన**

ప్రజాశక్తి - భీమవరం రూరల్

డ్రైవర్ల జీవితంలో పెను ప్రమాదం చూపే జిఒ 106/2 చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని జై శ్రీభారత్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. కేంద్రం తీసుకొస్తున్న 106/2 సెక్షన్‌పై ఆందోళన వ్యక్తం చేస్తూ బుధవారం లారీ, భారీ వాహనాల డ్రైవర్లు స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీగా ప్రకాశం చౌక్ మీదుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని కొంతసేపు ఆందోళన చేశారు. అనంతరం తహశీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు డి.శ్రీనివాసరాజు, కార్యదర్శి టి.రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే అనేక ఇబ్బందుల కారణంగా డ్రైవర్లు సతమతమవుతున్నారన్నారు. డ్రైవర్ల తప్పు లేకపోయినప్పటికీ పదేళ్ల జైలు శిక్ష, రూ.ఏడు లక్షల జరిమానా విధించే విధంగా ఈ చట్టం ఉందన్నారు. ఈ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే భారీ వాహనాలు నడిపేందుకు డ్రైవర్ ముందుకు రావట్లేదని, ఈ చట్టంతో డ్రైవర్లంతా భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఈ విధానం వల్ల

తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న లారీ డ్రైవర్లు

రానున్నరోజుల్లో డ్రైవర్లు లేక రవాణ వ్యవస్థ సంక్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు డ్రైవర్‌నే బాధ్యులు చేయకుండా పూర్తిస్థాయి విచారణ చేపట్టి తర్వాత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, యూనియన్ నాయకులు, లారీ డ్రైవర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

## జాతీయస్థాయిలో 'విష్ణు' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

డాక్టర్ బివి.రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ భీమవరం వారి విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు ఎస్ఎఇ ఇండియా వారు దేశంలోనే మొట్టమొదటిసారిగా మధ్యప్రదేశ్‌లో ఇండోర్, పీథంపూర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయస్థాయి హైడ్రోజన్ బాహా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రూ.1.10 లక్షల నగదు బహుమతిని సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ మంగం వేణు తెలిపారు. ఎస్ఎఇ ఇండియా వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హైడ్రోజన్ బాహా పోటీల్లో దేశం నలుమూలల నుంచి జాతీయస్థాయిలో ఇంజినీరింగ్ విద్యార్థులు తయారు చేసిన ఆల్ టెరైన్ వాహనాలు ప్రదర్శించి వాటి పనితీరును పరీక్షిస్తారన్నారు. ఈ పోటీల్లో తమ కళాశాలలో మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగంలోని మూడు, నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థుల టీం అమిగో తయారు చేసిన హైడ్రోజన్ వాహనం ఐదు విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి నగదు పురస్కారాన్ని అందుకుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రోజన్‌తో నడిచే వాహనాలకు రానున్న రోజుల్లో చాలా ప్రజాదరణ ఉంటుందన్నారు. డైరెక్టర్ డాక్టర్ దసిక సూర్యనారాయణ విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ కెవి.విష్ణురాజు, వైస్ ఛైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రటరీ కె.ఆదిత్య విస్సం ఈ బాహా పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనుపరిచిన విద్యార్థులను అభినందించారు.

# ఆటల పోటీలు.. బహుమతులు

నరసాపురం రూరల్‌లో...


తాడేపల్లిగూడెంలో...

**ప్రజాశక్తి - నరసాపురం**

పట్టణంలో 13వ వార్డు నందు పిల్లలకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ సంవత్సరం అంతా పడిన కష్టాన్ని వృధా పాలయ్యేలా కోడిపందేలు, గుండాట వంటి జూదాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.జాన్ మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఇతర ప్రజాసంఘాలన్నీ గత 30 సంవత్సరాల నుంచి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు, ఆటలు పోటీలు నిర్వహిస్తున్నాయన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, ప్రోత్సాహిక బహుమతులను స్థానిక వార్డులో ఉన్న పెద్దల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షులు డి.అనిల్‌బాబు, పట్టణ ఉపాధ్యక్షురాలు కే.మనస్విని, జిల్లా కమిటీ సభ్యురాలు సన, డివైఎఫ్‌ఐ నాయకులు అడ్డాల మురళీకృష్ణ, పి.సాగర్, ఎండి.అన్నామని, బి.ఆదిత్య పాల్గొన్నారు.

మండలంలోని రుస్తుంబాదలో గోగులమ్మ ఆలయం వద్ద సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే కబడ్డీ పోటీలు బుధవారం ప్రారంభించారు. క్రీడా జ్యోతిని ఆర్‌డిఒ అంబరీష్‌తో కలిసి మాజీ మంత్రి సుబ్బారాయడు వెలిగించారు. తొలుత ఆర్‌డిఒ అంబరీష్, మాజీ మంత్రి సుబ్బారాయుడు, మాజీ ఎంఎల్‌ఎ జానకిరామ్ పావురాలు ఎగురవేసి, రిబ్బన్ కట్ చేశారు. ఈ పోటీలు ఈ నెల 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**యలమంచిలి :**మండలంలోని పలు గ్రామాల్లో ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు బుధవారం కూడా కొనసాగాయి. ముగ్గులు, మ్యూజికల్ చైర్స్, కుండ కొట్టుడు, కళ్లకు గంతలు వంటి ఆటల పోటీల్లో చిన్నారులతో పలువురు మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు సరిపల్లి జయప్రభ మాట్లాడుతూ ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ ఆటల పోటీలకు ప్రజల నుంచి మంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండలాధ్యక్ష కార్యదర్శులు జిల్లెల్ల ప్రశాంతి, బాతిరెడ్డి సుగుణ, నాయకులు ఎస్.నాగమణి, పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం :**మండలంలోని నవాబుపాలెం గ్రామంలో బుధవారం సంక్రాంతి ఆటల పోటీల్లో భాగంగా మహిళలకు ముగ్గులు, కుర్చీలాట, లెమన్ స్పూను, బాల బాలికలకు రన్నింగ్ ఆటలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు, జిల్లా కమిటీ సభ్యులు కండెల్లి రమేష్‌బాబు మాట్లాడుతూ చెడు సంస్కృతికి వ్యతిరేకంగా 38 సంవత్సరాల నుంచి నవాబుపాలెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ సర్పంచి మద్దుకూరి గంగాభవాని మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విజేతలకు సర్పంచి మద్దుకూరు గంగాభవాని, మద్దుకూరి ధనరాజు, రాంబాబు మెడికల్స్ రాంబాబు, సన్నిధి మంగరాజు, మంచాల నాగేశ్వరరావు బహుమతులు అందించారు.

యలమంచిలిలో...

**నరసాపురం రూరల్ :**యువత చెడు మార్గాల వైపు కాకుండా క్రీడల వైపు ఆకర్షితులై ఉండాలని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ తిరుమాని నాగరాజు పిలుపునిచ్చారు. సంక్రాంతి సందర్భంగా వేములదీవి గొందిమూల గ్రామంలో నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలను ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ తిరుమాని నాగరాజు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ కమిటీలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. అనంతరం చెడుగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.జాన్ మాట్లాడుతూ గురువారం నియోజకవర్గస్థాయి వాలీ బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ ఆటలు పోటీలకు డివైఎఫ్‌ఐ జిల్లా మాజీ నాయకులు కవురు పెద్దిరాజు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ అధ్యక్షులు తుమ్మ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఆటలు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నరసాపురం పట్టణ అధ్యక్షులు డి.అనిల్‌బాబు, బొక్క దుర్గారాజు, పుడింది దుర్గాప్రసాద్, కోడి తరుణ్, బొక్క యుగంధర్, కవురు దుర్గాప్రసాద్, స్థానిక గ్రామపెద్దలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

నరసాపురంలో...


పరీక్షలు చేస్తున్న వైద్యులు

## భీమవరంలో వైద్య శిబిరం ప్రారంభం

**ప్రజాశక్తి - భీమవరం రూరల్**

అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో అందిస్తున్న వైద్య చికిత్సలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజు అన్నారు. మండలంలోని మెంటేవారితోటలోని అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ వైద్య సహాయ కేంద్రంలో ప్రారంభమైన ఆక్యుపెజర్ వైద్య చికిత్స ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. రాజస్థాన్ హనుమాన్ ఘడ్‌కు చెందిన డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఆరోగ్య సంస్థ జీవన్ సంస్థాన్ అక్యుపెజర్ థెరపిస్ట్ డాక్టర్ తాన్‌రాజ్‌చౌదరి, డాక్టర్ రేవంత్ చౌదరి ఆధ్వర్యంలో వైద్య చికిత్సలు అందించారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్‌రాజు మాట్లాడుతూ నేటి నుంచి 22 తేదీ వరకు ఉదయం, సాయంత్రం వైద్య చికిత్సలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, ఎబిఎస్‌వికె ట్రస్ట్ ఛైర్మన్ బి.బలరాం, వసుధ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ ఎంవి.రామరాజు మానవత సంస్థ ప్రతినిధి బుద్ధరాజు వెంకటపతిరాజుస్వామి యోగేశ్వరానంద వృద్ధుల ఆశ్రమం ప్రతినిధి సత్యనారాయణరాజు, పాకలపాటి సీతారామరాజు, సాగిరాజు సత్యనారాయణరాజు, గొట్టుముక్కల రామలింగరాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాశక్తి - నరసాపురం**

పట్టణంలోని టైలర్ హై స్కూల్‌లో 1995-96 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. కుటుంబసభ్యులు, చిన్ననాటి మిత్రులు, ఆనాటి గురువులతో సరదాగా ఆటపాటలతో గడిపారు. తొలుత ఆనాటి గురువులను సన్మానించారు.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు

**ప్రజాశక్తి - ఉండి**

రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఉండి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్‌కళ అన్నారు. మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన అర్చకుని చేతిలో తీవ్రంగా గాయపడి భీమవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని, ఆమె తల్లిని బుధవారం రూత్‌కళ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువైందన్నారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు అధికమయ్యాయన్నారు. మహిళలపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బాధితురాలికి టిడిపి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు,. సాటి మహిళపై హత్యాయత్నం చేసినప్పటికీ హోం మంత్రి తానేటి వనిత స్పందించకపోవడం బాధాకరమన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. రూత్‌కళతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్ ఉన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ జాతర

**ప్రజాశక్తి - మొగల్తూరు**

మొగల్తూరులోని గ్రామ దేవత నడివీధి ముత్యాలమ్మ జాతరను నిర్వాహకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం ఆధ్వర్యంలో పులిహోర, కదంబరి, చక్రపొంగలి, దద్దోజనం, కేసరి తదితర ప్రసాదాలు వర్తక సంఘ సభ్యులు యాత్రికులకు అందించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని మేళతాళాలతో ఊరేగించి అర్ధరాత్రి గ్రామ పొలిమేర దాటించారు. యాత్రికులకు ఎవంటి అసౌకర్యాలు కలక్కుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.


క్రీడాకారులను అభినందిస్తున్న ఎన్‌ఆర్‌పి అగ్రహారం సర్పంచి

## క్రీడాకారులకు అభినందన

**ప్రజాశక్తి - ఉండి**

మండల స్థాయిలో క్రికెట్ విభాగంలో విజేతగా నిలిచిన ఎన్‌ఆర్‌పి అగ్రహారం క్రికెట్ జట్టుకు ఆ గ్రామ సర్పంచి సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పల్లెలో ఎంతోమంది ప్రతిభ ఉన్న క్రీడాకారులు సరైన ప్రోత్సాహకరం లేక మరుగున పడిపోయారన్నారు. అటువంటివారిని ప్రోత్సహించేందుకే సిఎం జగన్ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. మండల స్థాయిలో విజేతగా నిలిచిన తమ క్రికెట్ జట్టు జిల్లా స్థాయిలో తమ గ్రామాన్ని విజేతగా నిలపాలని వారు ఆకాంక్షించారు. క్రికెట్ జట్టును బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సూరవరపు వెంకటాచార్యులు, గ్రామ ఎంపిటిసి సభ్యులు మున్నలూరి సువర్ణలక్ష్మిశ్రీనివాస్, మాజీ సర్పంచి మునుకోలు సింహాచలం, గలవిల్లి ధనుంజయ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

## 14 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం**

ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన రోడ్డు భద్రతా మాసోత్సవాలు వచ్చే నెల 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు స్థానిక డిపో మేనేజర్ యేలూరి సూర్యనారాయణమూర్తి బుధవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం అందించడమే లక్ష్యంగా డ్రైవర్లు ఆరోగ్యకరమైన అలవా ట్లు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని, గ్యారేజ్ సిబ్బంది బస్సుల మెయింటెనెన్స్ పూర్తి స్థాయిలో చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా పోలేరమ్మ జాతర

**ప్రజాశక్తి - ఉండి**

మండలంలోని యండగండి గ్రామంలో పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి ఛైర్మన్, ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయపేటలో గతేడాది గ్రామానికి చెందిన మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు నిర్మించిన నూతన ఆలయంలోకి అమ్మవారిని ఆనందోత్సవాల మధ్య పంపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పంపిణీ

**పాలకొల్లు :**పాలకొల్లు 15వ వార్డులో టిడ్కో లబ్ధిదారులకు డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ బుధవారం తాళాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారునికి సొంతింటి కల నెరవేరాలనే లక్ష్యంతో సిఎం జగన్ తలపెట్టిన కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ నిమ్మల మున్సిపల్ ఆఫీస్‌లో అడ్డు తగిలారని చెప్పారు. సంక్రాంతి పండుగలో వెలుగు నింపాలనే లక్ష్యంతో రెండో సారి 705 ఇళ్లు ఇవ్వాలని మున్సిపాలిటీలో కార్యక్రమం పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా అక్కడకు వచ్చి గొడవ చేయటం అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉనికిల శ్రీనివాస్, పిల్ల అప్పాజీ, పాలపర్తి కృపనాథ్, జోగి వెంకటేశ్వరరావు, మండెల ఫణీనాథ్, 15వ వార్డు ఇన్‌ఛార్జి యడ్ల ధనకొండలరావు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో**
**I.A. No. 1695/2023 in O.S. No. 512/2023**
*Between:*
మేడపాటి పార్వతి -పిటీషనరు/వాది
మరియు
మేడపాటి శాంతిలక్ష్మి -రెస్పాండెంట్/ప్రతివాది
రెస్పాండెంట్/ప్రతివాది: మేడపాటి శాంతిలక్ష్మి, భర్త: శ్రీహరి గోపాలరెడ్డి, హిందూ, స్త్రీ, ప్లాట్ నెంబరు: 3, 1st ఫ్లోర్, శ్రీరాఘవేంద్ర ఎన్‌క్లేవ్, చెరుకువాడ, పెనుగొండ, పెనుగొండ మండలం.
పై నంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా అందుకుని యుండుటలేదు. కాబట్టి పై కోర్టు వారి ఎదుట **ది. 06-02-2024 ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయతు** మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయి పై పిటిషన్ నందు మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నంబరు పిటిషన్ తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
**G.V.V.APPAJI**
తణుకు వాది తరపు న్యాయవాది, రేలంగి
ది.12-01-2024 సెల్: 9948809596

**In the Court of the Additional Senior Civil Judge, Eluru**
**E.P. No. 33/2021**
**O.S. No. 257/2014**
Mungara George ...DHr
AND
Daggumalli Deveedu Raju and Others ...JDrs
వేలం ప్రకటన
పై నెంబరు గల E.P. No. 33/2021 గ్రంధములో ఈక్రింది తెలిపిన EP Schedule దాఖల ప్రోపర్టీని శ్రీ కోర్టు వారు **ది. 02-02-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** వేలం వేయబడును. కావున ఆసక్తి కలవారు అనగా వేలంలో పాల్గొనదలచినవారు ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ 1/4 వంతు అమౌంట్‌తో పై తెలిపిన కోర్టు ఎదుట హాజరు కావలెను.
**SCHEDULE**
*West Godavari District, Eluru Sub Registry, Eluru Mandal, Pydichintapadu (V), Survey No. 91, an extent of 100 sq.yards of site and RCC building therein bearing D.No. 1-105, within the following boundaries.*
**EAST:** House site of Daggumalli Chakradhara Rao alias Chakra Rao. **NORTH:** Lane. **WEST:** House site of Daggumalli Peetraju. **SOUTH:** House site of Pallem Nagabhushanam.
***DHr Value: Rs. 10,00,000-00***
***Amin Value: Rs. 6,00,000-00***
**GOTTUMUKKALA RONALD RAJU**
Advocate, High Court of AP/TS
State President
United Lawyer's Front of A.P
*Eluru, Dt.16-01-2024*

**మహారాజశ్రీ తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో**
**O.S. No. 512/2023**
*Between:*
మేడపాటి పార్వతి -వాది
మరియు
మేడపాటి శాంతిలక్ష్మి -ప్రతివాది
ప్రతివాది: మేడపాటి శాంతిలక్ష్మి, భర్త: శ్రీహరి గోపాలరెడ్డి, హిందూ, స్త్రీ, ప్లాట్ నెంబరు: 3, 1st ఫ్లోర్, శ్రీరాఘవేంద్ర ఎన్‌క్లేవ్, చెరుకువాడ, పెనుగొండ, పెనుగొండ మండలం.
పై నంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా అందుకుని యుండుటలేదు. కాబట్టి పై కోర్టు వారి ఎదుట **ది. 06-02-2024 ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయతు** మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయి పై దావా నందు మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నంబరు దావా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
**G.V.V.APPAJI**
తణుకు వాది తరపు న్యాయవాది, రేలంగి
ది.12-01-2024 సెల్: 9948809596

# తగ్గని కోడిపందేల జోరు

**ప్రజాశక్తి - నరసాపురం**

పట్టణంలో రెండు చోట్ల కోడిపందేలు నాలుగో రోజు కూడా జరిగాయి. పట్టణ శివారులోని రుస్తుంబాద, వీవర్స్ కాలనీ ప్రాంతంలో అధికార పార్టీ నాయకుల కన్నుసన్నల్లో పందేలు నిర్వహించారు. కోడిపందేలతో పాటు గుండాట, కోతాట ఆటలు కూడా జరిగాయి.

**పాలకొల్లు :** పాలకొల్లులో వరుసగా నాలుగో రోజు కోడిపందేలతో పాటు గుండాల, పేకాట వంటి జూదం జాతర జరిగింది. పోలీసులు మధ్యాహ్నం వీటికి అనుమతి ఇవ్వడంతో నిర్వాహకులు జూదం జాతరకు ఏర్పాట్లు చేశారు. రూ.లక్షల్లో చేతులు మారాయి. రాత్రి కూడా పందేలు పెద్ద ఎత్తున జరిగాయి.

**యలమంచిలి :** గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్రాంతి నేపథ్యంలో కోడిపందేలు, గుండాట, పేకాట వంటి జూదాలు నాలుగో రోజు కూడా కొనసాగాయి. సాధారణంగా ప్రతిఏడాది మూడు రోజులు మాత్రమే పరిమితమయ్యే సంక్రాంతి పందేలు నాలుగో రోజు కూడా పలు ప్రాంతాల్లో కోడిపందేలతో పాటు గుండాట, పేకాట వంటి జూదాలు విచ్చలవిడిగా కొనసాగాయి.

**పోడూరు :** మండలంలో కోడిపందేలు, గుండాట బుధవారం కూడా జరిగాయి.

**ఉండి :** మండలంలో బుధవారం మధ్యాహ్నం నుంచి కోడిపందేలు జోరందుకున్నాయి. కోడిపందేలతో పాటు పేకాట, గుండాట వంటి వాటిని నిర్వహించారు. ఉండిలోని పేకాట స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,83,600 నగదును స్వాధీనం చేసుకున్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ జయప్రదానికి పిలుపు

**ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం**

రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.400 కోట్లకుపైగా వెచ్చించి అంబేద్కర్ స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం సిఎం జగన్ చిత్తశుద్ధికి నిదర్శనమని తాడేపల్లిగూడెం ఎఎంసి ఛైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 19వ తేదీన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ చారిత్రాత్మకమైన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సంపత్ కోరారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, పార్టీ మండల ప్రెసిడెంట్, నవాబుపాలెం సొసైటీ ఛైర్మన్ జడ్డు హరిబాబు, వైస్ ఎంపిపి కట్టా రంగబాబు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**ప్రజాశక్తి - భీమవరం రూరల్**

రాజ్యాంగ పరంగా సంక్రమించిన ఓటు హక్కును ఒక్క నిమిషం ఆలోచించి సుస్థిర పాలకులను ఎన్నుకోవాలని భీమవరం పోస్టల్ డిప్యూటీ సూపరింటెండెంట్ సురేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు స్వచ్ఛంద వినియోగంపై బుధవారం ప్లకార్డులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తమ పోస్టల్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. హెడ్ పోస్ట్‌మాస్టర్ రామానుజచార్యులు మాట్లాడుతూ నిష్పక్షపతంగా నిర్మోహమటంగా ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆదర్శమన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రతి భారతీయుడు ఈ విషయంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు.

## బీచ్‌లో మృతదేహం లభ్యం

**మొగల్తూరు :**మండలంలోని కెపి.పాలెం బీచ్‌లో ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఎఎస్‌ఐ యు.రాజేంద్ర తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం ఉదయం బీచ్‌లో వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి పరిశీలించారు. పెదప్రోలు వెంకటేశ్వరరావు కనిపించడంలేదని ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ మృతదేహం వెంకటేశ్వరరావు(52)గా నిర్ధారించారు. మృతుని కుటుంబసభ్యులు అక్కడకు వచ్చి మృతదేహం వెంకటేశ్వరరావుదిగా నిర్ధారించారని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసాపురంలోని ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎఎస్‌ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

**మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఇ.పి. నెం. 113/2013 ఇన్ ఓ.ఎస్. నెం. 139/2009**
*బిట్వీన్:*
గర్లపాటి కృష్ణమూర్తి -డిక్రీ హోల్డర్
మరియు
చారుగుళ్ల సుబ్బరాజు & వగైరా -జడ్జిమెంట్ డెటార్సు
పై నెంబరు దాఖలా వారంటు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో **ది. 02-02-2024వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** బహిరంగంగా వేలం వేయుదురు. కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.
**వాది తరపు దాఖలు చేసిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తి**
పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రీ, చింతలపూడి గ్రామ కంఠం, ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా మొత్తము చ॥గ॥ 1118-2లు స్థలము మరియు డోరు నెం. 8-45రు అసెస్‌మెంట్ నెం. 1006, 1007 మరియు అందులో గల పంచాయితీ అసెస్‌మెంట్ నెం. 3901రు గల రేకుల షెడ్డు వగైరా క్రింద తెలిపిన 7 అయిటమ్ ఆస్తికి హద్దులు:
**ఐటమ్ నెం.1:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 134-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** గురుభట్లగూడెం రోడ్డు అ. 39-5లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-0లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 37-8లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 10,72,000/-లు**
**ఐటమ్ నెం.2:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్ నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 117-2-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** ఐటమ్ నెం.1 దాఖలా కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 58-6లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 18-7లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.3రు దాఖలా స్థలం అ. 58-3లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 9,37,600/-లు**
**ఐటమ్ నెం.3:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 189-3-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి నారాయణరావు గారి స్థలం అ. 23-8లు. **దక్షిణం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 58-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-4లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.4రు దాఖలా స్థలం అ. 68-0లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 15,14,400/-**
**ఐటమ్ నెం.4:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 157-7-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 25-1లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 3రు దాఖలా స్థలం అ. 68-0లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 15-6లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.5రు దాఖలా స్థలం (ఐటమ్ నెం.5, 41.3లు మరియు చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 30.9లు) అ. 72-0లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 12,61,600/-**
**ఐటమ్ నెం.5:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 182-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 35-0లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 4రు దాఖలా స్థలం అ. 41-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 34-11లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.6రు దాఖలా స్థలం అ. 52-5లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 14,56,000/-**
**ఐటమ్ నెం.6:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 187-1-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 26-5లు. **దక్షిణం:** ఐటమ్ నెం.5 రు దాఖలా స్థలం అ. 52-5లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 40-10లు. **ఉత్తరం:** ఐటమ్ నెం. 7రు దాఖలా స్థలం అ. 47-9లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 14,96,800/-**
**ఐటమ్ నెం.7:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 150-5-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 34-9లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 6రు దాఖలా స్థలం అ. 47-9లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 27-1లు. **ఉత్తరం:** జె.ఎం.గ్జేవియర్ వగైరాల స్థలం అ. 40-0లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 12,04,000/-**
**1 నుండి 7 అయిటమ్‌ల మొత్తం**
**అమీనా కిమ్మత్తు (విలువ) రూ. 89,42,400/-**
**అంబటి మణికుమార్**
అడ్వకేట్, ఏలూరు

**మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఇ.పి. నెం. 148/2013 ఇన్ ఓ.ఎస్. నెం. 81/2007**
*బిట్వీన్:*
పువ్వాడ రామాంజనేయులు (డైడ్) -డిక్రీ హోల్డర్
అండ్ వగైరా
మరియు
చిట్లూరి పురుషోత్తం (డైడ్), వగైరా -జడ్జిమెంట్ డెటార్సు
పై నెంబరు దాఖలా వారంటు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో **ది. 02-02-2024వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** బహిరంగంగా వేలం వేయుదురు. కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.
**వాది తరపు దాఖలు చేసిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తి**
పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రీ, చింతలపూడి గ్రామ కంఠం, ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా మొత్తము చ॥గ॥ 1118-2లు స్థలము మరియు డోరు నెం. 8-45రు అసెస్‌మెంట్ నెం. 1006, 1007 మరియు అందులో గల పంచాయితీ అసెస్‌మెంట్ నెం. 3901రు గల రేకుల షెడ్డు వగైరా క్రింద తెలిపిన 7 అయిటమ్ ఆస్తికి హద్దులు:
**ఐటమ్ నెం.1:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 134-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** గురుభట్లగూడెం రోడ్డు అ. 39-5లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-0లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 37-8లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 10,72,000/-లు**
**ఐటమ్ నెం.2:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్ నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 117-2-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** ఐటమ్ నెం.1 దాఖలా కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 58-6లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 18-7లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.3రు దాఖలా స్థలం అ. 58-3లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 9,37,600/-లు**
**ఐటమ్ నెం.3:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 189-3-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి నారాయణరావు గారి స్థలం అ. 23-8లు. **దక్షిణం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 58-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-4లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.4రు దాఖలా స్థలం అ. 68-0లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 15,14,400/-**
**ఐటమ్ నెం.4:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 157-7-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 25-1లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 3రు దాఖలా స్థలం అ. 68-0లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 15-6లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.5రు దాఖలా స్థలం (ఐటమ్ నెం.5, 41.3లు మరియు చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 30.9లు) అ. 72-0లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 12,61,600/-**
**ఐటమ్ నెం.5:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 182-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 35-0లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 4రు దాఖలా స్థలం అ. 41-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 34-11లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.6రు దాఖలా స్థలం అ. 52-5లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 14,56,000/-**
**ఐటమ్ నెం.6:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 187-1-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 26-5లు. **దక్షిణం:** ఐటమ్ నెం.5 రు దాఖలా స్థలం అ. 52-5లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 40-10లు. **ఉత్తరం:** ఐటమ్ నెం. 7రు దాఖలా స్థలం అ. 47-9లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 14,96,800/-**
**ఐటమ్ నెం.7:** పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 150-5-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 34-9లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 6రు దాఖలా స్థలం అ. 47-9లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 27-1లు. **ఉత్తరం:** జె.ఎం.గ్జేవియర్ వగైరాల స్థలం అ. 40-0లు.
**అమీనా కిమ్మత్తు: రూ. 12,04,000/-**
**1 నుండి 7 అయిటమ్‌ల మొత్తం**
**అమీనా కిమ్మత్తు (విలువ) రూ. 89,42,400/-**
**అంబటి మణికుమార్**
అడ్వకేట్, ఏలూరు